## లోక్ అదాలాత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 2 : మూడు నెలలకు ఒక సారి నిర్వహించే జాతీయ లోక్‌అదాలాత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డీఎల్ఎస్ఏ చైర్మన్ కె ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కోర్టులో ఆయన ఛాంబర్‌లో డీఎల్ఎస్ఏ కార్యదర్శి భోనగిరి సౌజన్యతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రాజీ పడడం ద్వారా ఇద్దరు గెలిచి సమస్య పరిష్కరం అవుతుందన్నారు. 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధికంగా కేసులు పరిష్కరించేల చర్య లు తీసుకుంటున్నామన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిష్కరించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 2 : ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు పెండింగ్‌లో లేకుండా చూడాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామల దేవి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరిస్తు వాటిని పరిష్కరించేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు అందించారు. జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, డీఆర్‌డీఏ సాయన్న, సంక్షేమ అధికారులు రాజలింగు, మనోహార్,మిల్కా, ప్రణీ త,మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరమ్మతులు చేయిస్తున్నాం

ఎదులాపురం, సెప్టెంబర్ 2 : రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా విద్యుత్ స్తంబాలు భారీగా డ్యామెజ్ అయ్యాయి. వాటిని గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నామని ఎస్ఈ జేఆర్ చౌహన్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామన్నారు. 9440811700కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు.

## జిల్లాకు చేరుకున్న సైకిల్ ర్యాలీ

ఎదులాపురం, సెప్టెంబర్ 2 : ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేల సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని టెరిటోరియల్ ఆర్మీ మేజర్ అభయ్‌జిత్ సింగ్ అన్నారు. టెరిటోరియల్ ఆర్మీ 75వ వసంతాన్ని పురస్కరించుకోని సియచిన్ గ్లేషియర్ నుంచి జూలై 30న చేపట్టిన సైకిల్ ర్యాలీ సోమవారం ఆదిలాబాద్‌కు చేరుకుంది. ఈ ర్యాలీకి ఎన్‌సీసీ కెప్టెన్ గాలి అశోక్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టెరిటోరియల్ ఆర్మీ మేజర్ అభయ్ జిత్ సింగ్ మాట్లాడుతూ టెరిటోరియల్ ఆర్మి 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని ఇందిరా పాయింట్ వరకు సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. 55 రోజుల పాటు 5,500 కిలోమీటర్లు సాగుతుందన్నారు. కార్యక్రమంలో టెరిటోరియల్ ఆర్మీ మేజర్ ఏఎస్ రవత్, ఎస్సీసీ సీనియర్ జేసీఓ భగీరథ్ రాం, కేర్‌టేకర్ చంద్రకాంత్ పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్

ఎదులాపురం, సెప్టెంబర్ 2 : ఆదిలాబాద్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో తాళం వేసి ఉన్న టీచర్ ఇంటికి దొంగతనానికి యత్నించిన దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. ఈనెల ఒకటో తేదీన బ్రాహ్మణవాడలోని ఓ ఇంట్లో కింది పోర్షన్‌లో అద్దెకు ఉంటున్న మాయర్ సుభాష్ ఇంట్లో మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి చొరబడ్డారు. పై అంతస్తులో ఉన్న ఇంటి యజమాని చప్పుడు రావడంతో కిందికి వచ్చే చూసేసరికి దొంగలు అక్కడ నుంచి పారిపోయారు. మయార్ సుభాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాకు చెందిన షధాబ్(32) అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా ఈయనతోపాటు మరో ఇద్దరు ఒక రోజు ముందుగానే కృష్ణ లాడ్జి డూప్లికేట్ ఆధార్ కార్డు, అరుణ్ పేరుతో లాడ్జి బుక్ చేశారు. ఫరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## ప్రత్యేకాధికారులు పాఠశాలను సందర్శించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 2 : ప్రత్యేక అధికారులు ప్రతి నెల పాఠశాలను సందర్శించి రిజిష్టర్లను పరిశీలించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో డీఈవో, ప్రత్యేకాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రత్యేకాధికారులు పాఠశాలను సందర్శించిన వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వారం పాఠశాలను సందర్శించినప్పుడు తప్పనిసరిగా పాఠశాలల్లో అకాడమిక్ గైడెన్స్ రిజిష్టర్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, రిజిష్టర్ ఆప్‌డేట్, ఎంఎన్‌వోలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు అందులో సంతకం చేశారా లేదా అని పరిశీలించాలన్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల నాణ్యతను పరిశీలించాలని, ఎఫ్ఎల్ఎన్ చూడాలన్నారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, డీడబ్ల్యూవో బి సబిత, డీఆర్‌డీవో, ఏసీడీపీవో మిల్కా, సీడీపీవోలు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయానికి పది సంవత్సరాలు పూర్తి

ఎదులాపురం, సెప్టెంబర్2 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి విడిపోయి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంగా ఆవిర్భవించి నేటితో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నమని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కళాశాలలో కార్యక్రమాన్ని ఎర్పాటు చేశారు. యూనివర్సిటీ ప్రధాన బోధన, పరిశోధన, విస్తరణ అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. అనంతరం రైతులు రైతులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, బి. గోవర్ధన్ యాదవ్, భీంపూర్ ఇంటిగ్రేటెడ్ రైతులు లక్ష్మణ్, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ రాంప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వై. ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

















